వైద్య వృత్తి పవిత్రమైనది

తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బొడ్డు నాగేశ్వరరావును సన్మానిస్తున్న సిబ్బంది


డాక్టర్ శ్రీదేవిని సన్మానిస్తున్న వైద్యారోగ్యశాఖ సిబ్బంది

కూసుమంచి, జూలై 1 : వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, దానిని ప్రజలకు సేవ చేయడానికి ప్రతిఒక్కరూ ఉపయోగించాలని మండల వైద్యులు డాక్టర్ కిషోర్ అన్నారు. కూసుమంచి పీహెచ్‌సీలో డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం కేక్ కట్ చేసి సిబ్బంది డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

వైద్యులకు సన్మానం

ఖమ్మం, జూలై 1: ఇంటర్నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా నగరంలోని డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ జానపాటి సురేష్-ప్రవీణ దంపతులు, డాక్టర్ వేముల రాజకుమార్ దంపతులను తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి సోమవారం సన్మానించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, నాయకులు పెండెం జనార్ధన్, బండారు శ్రీను, తాటి శ్రీనివాసరావు, దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, పారుపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో..

ఖమ్మం, జూలై 1: మాల మహానాడు ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో డాక్టర్ డే జరిగింది. జిల్లా అధ్యక్ష,. ప్రధాన కార్యదర్శులు కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జగదీష్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ దామల్ల వెంకట్, డాక్టర్ తెనాలి సురేష్, డాక్టర్ పవన్న, డాక్టర్ మెట్టు సుందర్రావు, డాక్టర్ మెట్టు శ్రీదేవి సామాజిక సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావులను గౌరవ సలహాదారు గుంతేటి వీరభద్రం సన్మానించారు.

వైద్యులకు అవార్డుల ప్రదానం

ఖమ్మం సిటీ, జూలై 1: డాక్టర్స్ డే కార్యక్రమాన్ని నగరంలోని టీటీడీసీ భవనంలో సోమవారం 'ప్రైడ్ ఇండియా' సంస్థ నిర్వహించింది. దీని చైర్మన్ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పుప్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫ్యామిలీ కోర్టు జడ్జి అర్చన కమారి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్, వీహెచ్‌పీ చైర్మన్ బోనాల కృష్ణ పాల్గొన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్, డాక్టర్ కావ్య, డాక్టర్ స్రవంతిలకు డాక్టర్ బీసీ రాయ్ అవార్డులను జడ్జి అర్చన కమారి ప్రదానం చేశారు. సమగ్ర శిక్షణ ఆయుష్మాన్ భారత్ జిల్లా సీఎంవో డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ గోపీకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

'త్రివేణి'లో..

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 1: నగరంలోని త్రివేణి పాఠశాలలో సోమవారం డాక్టర్స్ డే వేడుక జరిగింది. డాక్టర్ బిదన్‌చంద్రరాయ్ చిత్రపటానికి డాక్టర్ ఎం.ప్రదీప్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. స్కూల్ డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్‌లో...

ఖమ్మం రూరల్, జూలై 1 : మండలంలోని యం.వెంకటయపాలెం ప్రభుత్వ వైద్యశాలలో హెచ్ఈవో శ్రీరాములు ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవికి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ఆన్ని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లు సిద్ధంగా ఉంచామన్నారు. పిల్లల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో...

ఎర్రుపాలెం, జూలై 1 : మండల వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం గ్రామానికి చెందిన వైద్యులు ప్రవీణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పరమేశ్వరరావు మాట్లాడుతూ..ప్రవీణ్‌కుమార్ ప్రతి సంవత్సరం పేదలకు వివిధ రకాలైన వైద్యసేవలు అందిస్తూ గ్రామస్తుల మన్ననలు పొందారని, ఆయన సేవలను గుర్తించి వాసవీక్లబ్ సభ్యులు డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించామన్నారు. కార్యక్రమంలో దూపకుంట్ల వెంకటఅప్పారావు, నరసింహారావు, ఫణికుమార్, దొడ్డ సంధ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో...

తిరుమలాయపాలెం, జూలై 1 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం డాక్టర్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనతరం ఆసుపత్రిలోని వైద్యులను సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మట్టా దంపతులకు వైద్యం.. ప్రజాసేవ రెండు కళ్లు

సత్తుపల్లి, జూలై 1: ఒకవైపు ప్రజా నేతలుగా ప్రజాసేవ.. మరోవైపు వైద్యులుగా రోగులకు వైద్యసేవలు అందిస్తున్నారని లైవ్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ దంపతులను శాలువాతో సత్కరించారు. అనంతరం డాక్టర్ రాగమయికి చిత్రపటాన్ని అందజేశారు. రామకృష్ణ, నాగేశ్వరరావు, గండ్ర కిశోర్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, జూలై 1 : మండలంలోని ఏదులాపురం, మండల కేంద్రం పెద్దతండ పంచాయతీ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ క్రాంతి సిన్హా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ ఎక్స్‌రోడ్ 11కేవీ ఫీడర్‌లో మెయింటనెన్స్‌లో భాగంగా చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఉదయం 9-11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను పునః ప్రారంభించాలని వినతి

మధిర రూరల్, జూలై 1 : మండలంలోని మల్లారం బీసీ కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్ 1ను పునః ప్రారంభించాలని గ్రీవెన్స్‌లో జడ్పీ సీఈవోకి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందించినవారిలో ఉపాధ్యక్షుడు షేక్.నాగుల్‌మీరా, శివనాయక్, మధు, వంశీ ఉన్నారు.

ఆంథోనీ రాజ్ గురుకు పట్టాభిషేకం

ఖమ్మం, జూలై 1: నగరంలోని ఆర్‌సీఎం చర్చిలో సోమవారం ఫ్రాన్సిస్ ఆంథోనీ రాజ్ గురుకు పట్టాభిషేకం మహోత్సవాన్ని ముఖ్య అతిథి, ఖమ్మం పీఠం ఆర్‌సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. ఖమ్మం పీఠం విశ్రాంత బిషప్ మైపన్ పాల్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాధ్యూ వరప్రసాద్ రాజు పాల్గొన్నారు.

అతిసార నియంత్రణపై అవగాహన

రఘునాథపాలెం, జూలై 1: అతిసార వ్యాధి నియంత్రణపై మండలంలోని రేగులచలక అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల తల్లిదండ్రులకు సోమవారం ఏఎన్ఎం, హెల్త్ సూపర్‌వైజర్ అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్, జింక్ ట్యాబ్లెట్లు ఇచ్చారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

సత్తుపల్లిటౌన్, జూలై 1: సత్తుపల్లి పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన పెనుగొండ రమేష్‌ను ఆదివారం పట్టణ ప్రముఖులు, డాక్టర్ దయానంద్ కళాభారతిలో ఘనంగా సన్మానించారు. మొరిశెట్టి సాంబశివరావు, రామకృష్ణ, సత్యం బాబు, మోహన్‌రావు, రాజు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా బుజ్జి** W/o. **నెహ్రూ, వయస్సు : 41**సం॥లు, **నివాసం:** ఇ.నెం. 1-75, పంగిడి గ్రామం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయిం చుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, పంగిడి గ్రామపంచాయితీ పరిధిలోని ఈర్లపూడి రెవిన్యూ గ్రామము నందు గల RCC గృహము ఇంటి నెం. 1-75/2, ఖాళీ స్థల యుక్తముగా గల మొత్తం విస్తీర్ణము :209-00 చ॥గ॥ = 174-74 చ॥మీ॥., **డాక్యుమెంట్ నెం. 2796/2022,** RCC Roof House గృహ నిర్మాణ వైశాల్యం : 368-67 Sq. Fts. AC Sheet Roof (Including Toilet) 308-29 Sq.Fts. అందుగల ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, విద్యుత్ సర్వీస్ మరియు సమస్త శానిటరీ, ఫిక్చర్స్ సహా గలట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** జి. శ్రీను గారి ఇల్లు, **పడమర :** బి.నెహ్రూ గారి ఖాళీ స్థలము, **ఉత్తరం :** బి. నెహ్రూ గారి ఖాళీ స్థలము, **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★**హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్** నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు గిఫ్ట్ స్కీమ్

మాట్లాడుతున్న డీఎం రాజ్యలక్ష్మి

సత్తుపల్లిటౌన్, జూలై 1: డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులకు గిఫ్ట్‌స్కీమ్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు డీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. సోమవారం డిపో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికులను ఆదరించేందుకు ఈ స్కీం ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సత్తుపల్లి నుంచి విజయవాడ రూట్‌లో 6 డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, వాటిలో ప్రయాణించే మహిళా ప్రయాణికులు టికెట్ వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్‌స్కీం బాక్స్‌ల్లో వేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రీజినల్ స్థాయిలో ఖమ్మంలో విజేతలను ప్రకటించి ముగ్గురు విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

జేఎన్‌యూలో మండల విద్యార్థికి సీటు

ముదిగొండ, జూలై 1 : డిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ అత్యున్నత యూనివర్సిటీలో మండల విద్యార్థినికి సీటు లభించింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన కమర్తపు భూమిక సీయూఈటీ- పీజీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 300కి 271 మార్కులు సాధించింది. ఆల్ ఇండియా ఓబీసీ కేటగిరీలో 7వ ర్యాంకు సాధించింది. దీంతో భూమికకు జేఎన్‌యూలో ఎంఏ సోషయాలిజీలో సీట్ అలాట్ అయింది. భూమికను పలువురు ప్రముఖులు అభినందించారు.

కేఎంసీ కార్యాలయంలో ప్రజావాణి

ఖమ్మం, జూలై 1: ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని కమిషనర్ అభిషేక్ అగస్త్య నిర్వహించారు. మొత్తం 17 ఫిర్యాదులను స్వీకరించారు.

గ్రేస్ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

కొణిజర్ల, జూలై 1: విద్యార్థులకు గ్రేస్ విద్యాసంస్థ అందిస్తున్న సౌకర్యాలు, విద్యను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని వైరా ఏసీపీ ఎం.ఎ.రెహమాన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక గ్రేస్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎల్.ప్రసాద్, డైరెక్టర్ ఎస్.అజయ్‌కుమార్, గ్రేస్ చిల్డ్రన్ స్కూల్ ప్రిన్సిపాల్ వై.శ్రీవేణు, హెడ్ మాస్టర్ వాణీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

రఘునాథపాలెం, జూలై 1: అధికారులు ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షకు పలు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎంపీవో శ్రీనివాసరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరైన అధికారులు క్యాంపు ఆఫీస్‌లో కలవాలని ఆదేశించారు. అనంతరం శాఖల వారీగా అధికారులు తమ ప్రగతి నివేదికలు, గ్రామాల్లో చేపడుతున్న పనులను వివరించారు. అధికారులంతా సమన్వయంతో పనులు చేపట్టాలని, ఇతర శాఖల సమస్యలు మీ దృష్టికి వస్తే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు చెప్పాలని స్పష్టం చేశారు. మొక్కలు నాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, వానరాలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు, నీడనిచ్చేవి, పూలమొక్కలు నాటాలన్నారు. ఫోనో కార్పస్ చెట్లు ఎక్కడా కనిపించడానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నాటిన మొక్కలు చనిపోయాయని పంచాయతీరాజ్ అధికారులు అనడంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. మండలంలో పామాయిల్ సాగును పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రేగులచలకలో కోయచలక, రేగులచలక గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ భుక్యా గౌరి, జడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపీపీ గుత్తా రవి, తహసీల్దార్ లూథర్ విల్సన్, నాయకులు మలీదు జగన్‌మోహన్‌రావు, యండపల్లి సత్యం, చెరుకూరి పూర్ణచందర్‌రావు, కొంటెముక్కల నాగేశ్వరరావు, దీప్లానాయక్ పాల్గొన్నారు.

విశ్రాంత పోలీస్ అధికారులకు సన్మానం

సన్మానిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, జూలై 1: ఉద్యోగం విరమించిన పోలీస్ అధికారులను కమిషనర్ సునీల్ దత్ సోమవారం పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రిటైర్‌మెంట్ అనేది వృత్తికి మాత్రమేనని, వ్యక్తిత్వానికి కాదని కాదని అన్నారు. శేష జీవితాన్ని కుటుంబీకులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సన్మానం అందుకున్న వారిలో జి.గోపాల్ కృష్ణ (ఎస్సై-సీఎస్‌బీ), ఎం.అప్పారావు (ఎస్సై-సీఎస్‌బీ), ఎ.విష్ణుమూర్తి (ఎస్సై-ట్రాఫిక్), కె.సుబ్బారావు (ఎస్సై-ఖమ్మం త్రీ టౌన్), డి.ఉపాధ్యాయ్ (ఏఆర్ ఎస్ఐ కార్-ఖమ్మం), పి.కృష్ణయ్య (హెడ్ కానిస్టేబుల్-కొణిజర్ల పీఎస్), సిహెచ్.రంగాచార్యులు (కార్-ఖమ్మం), పి.అప్పారావు (హెడ్ కానిస్టేబుల్-సీసీఆర్‌బీ) ఉన్నారు. అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్‌రావు, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) నరేష్‌కుమార్, ఏసీపీ ఏఆర్ సుశీల్ సింగ్, ఆర్ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ నాయకుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'రైతుభరోసా'లో నిబంధనలు తొలగించాలి

మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్

మధిర, జూలై 1 : రైతు భరోసాలో నిబంధనలు తొలగించి రైతులకు ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా ఇవ్వాలని మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రైతువేదికలో ది రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ప్రత్యేక మహాజన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్ అధ్యక్షతన సలహాలు, సూచనలు అందించారు. రైతుభరోసాపై ప్రవేశపెట్టిన తీర్మాణాన్ని రైతులందరూ ఏకీభవించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధికారులు ఖుర్షిద్‌అలీ, ఏవో డీఎంకే శ్రీనివాసరావు, ఏఈవో సిందూర్, మాదాల రామారావు, వంకాయల పాటి వెంకటనాగేశ్వరరావు, దుంప ఉద్దండరెడ్డి, దంప వెంకటేశ్వరరెడ్డి, రంగిశెట్టి కోటేశ్వరరావు, మర్నీడు పుల్లారావు, పంగా సీతారామయ్య, శీలం నర్సిరెడ్డి, బట్టా గోవిందరాజు, దవభక్తిని సత్యనారాయణ, మాదాల నరసింహారావు, గుగులోతు వస్రం, తేజావత్ బాలు, సంఘ సెక్రటరీ దామా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

సత్తుపల్లిటౌన్, జూలై 1: భవన నిర్మాణ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక వీరవెంకయ్యభవన్ (ప్రజా సంఘాల కార్యాలయం)లో సోమవారం జరిగిన రూరల్ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ (ఆర్‌సీడబ్ల్యూయూ అనుబంధం) జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కార్మికులను ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలన్నారు. ఎన్.ఆనందరావు, ఎలగం కృష్ణ, మోదుగు వెంకటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాసరావు, హరి, వంగూరి రాము, బాలాజీ, నాగరాజు, రవీంద్ర, పాశం సాయిలు, ఎ.జయరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి ..

పెనుబల్లి, జూలై 1: మండల పరిధిలోని లంకపల్లి పీఎన్ ఆర్ ఫంక్షన్‌హాల్‌లో లంకపల్లి ఏరియా భవన నిర్మాణ కార్మికుల సంఘం(సీఐటీయూ అనుబంధం) జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సీఐటీయూఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ.. సెంట్రింగ్ వర్కర్స్ కార్మికులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. హరి, ఎస్.కే.చిన్నరాజి, గుంటూరు వెంకటేశ్వరరావు, ఎస్.కే.మస్తాన్, శ్రీనివాసరావు, నాగరాజు, మరకాల ఆనందరావు, నాగేశ్వరరావు, రజిని, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాపై సమావేశం

వైరారూరల్, జూలై 1: వైరా మండలంలోని పూసలపాడు, గరికపాడు సొసైటీ కార్యాలయాల్లో రైతుభరోసా అభిప్రాయాలపై జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. రైతుభరోసా పథకం అమలుపై రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకున్నారు. గరికపాడు సొసైటీ చైర్మన్ అయిలూరి కృష్ణారెడ్డి, పూసలపాడు ఉపాధ్యక్షుడు జి.గోపాలరావు, అధికారులు జగదీశ్, ఇందుమతి, ఉషారాణి, మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు గరికపాడు రెవెన్యూ పరిధిలో పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వేంసూరులో...

వేంసూరు, జూలై 1: రైతు భరోసా పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వరంగల్ డీఎల్‌వో ఎం.పత్యనాయక్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని అమ్మపాలెం కేజీమల్లెల సొసైటీ కార్యాలయాల పరిధిలోని రైతులతో ప్రత్యేక మహాజన సభలు నిర్వహించి రైతుల అభిప్రాయాలు సేకరించారు. మహాసభల్లో వ్యవసాయ అధికారి పీ.రామ్మోహన్, ఏఈలు కావ్య, అనూష, సొసైటీ చైర్మన్లు కాటేజ, మల్లారం మిద్దె నాగేశ్వరరావు, సీఈవో చెన్నారెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫుల్‌వీల్స్‌తో రోడ్డెక్కితే ట్రాక్టర్ సీజ్

ఎస్సై ఎస్.కే.షాకీర్

సత్తుపల్లి, జూలై 1: మండలంలో ట్రాక్టర్ యజమానులు ఎవరైనా ఫుల్‌వీల్స్‌తో తారు రోడ్డు ఎక్కి వాహనాలు నడిపితే ట్రాక్టర్లను సీజ్ చేస్తామని కల్లూరు ఎస్సై ఎస్.కే.షాకీర్ అన్నారు. సోమవారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. రైతులు దమ్ము చేయడానికి ఉపయోగించే ఫుల్‌వీల్స్‌ను ఇంటి దగ్గర ట్రాక్టర్ల మీద తీసుకొని వెళ్లి పని ప్రదేశంలో దించుకోవాలని తెలిపారు. ఫుల్‌వీల్స్ చక్రాలను తారు రోడ్లపై నడపవద్దన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆదివాసీ కుటుంబాలకు వైద్యశిబిరం

పెనుబల్లి, జూలై 1: మండల పరిధిలోని చౌడవరం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు ఆదివాసీలకు పరీక్షలు అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. హెల్త్‌సూపర్‌వైజర్ ప్రకాశ్‌రావు, ఏఎన్ఎం కుమారి, నాగమణి, ఆశా కార్యకర్తలు దేవమణి, నాగలక్ష్మీ, రజిని, రమాదేవి పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్, నోట్‌పుస్తకాల బహూకరణ

వేంసూరు, జూలై 1: మండల పరిధిలోని లింగపాలెం యూపీఎస్ స్కూల్ టీచర్ గండ్ర జయ జన్మదిన సందర్భంగా లయన్ గండ్ర సోమిరెడ్డి, జయ దంపతులు ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థి రేజర్ల గ్రామానికి చెందిన అనుకు సోమవారం ల్యాప్‌టాప్ అందజేశారు. లింగపాలెం యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు.

'వన మహోత్సవం'

వైరాటౌన్, జూలై 1: వైరాలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్, కాలేజీలో సోమవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మొక్కలు నాటారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ చింతా వేణు, ప్రిన్సిపాల్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్ కుసుమ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సైదులు, వార్డు ఆఫీసర్స్, మెప్మా ఆర్‌పీలు పాల్గొన్నారు.

గరికపాడు సొసైటీలో మహాజన సభ

వైరారూరల్, జూలై 1: వైరా మండలంలోని గరికపాడులోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు అయిలూరి కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో రైతు భరోసాపై రైతుల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు.

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

వైరాటౌన్, జూలై 1: పంటలకు గిట్టుబాటు ధరలు పెంచాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో రైతులను భాగస్వాములు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం జరిగిన వైరా మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ కమిటీకి పంపించిన అంశాలు, ఉత్పత్తి ఖర్చులను పరిగణనలోకి తీసుకొని మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో